జితేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర క్రీడా సలహాదారుడు, ఢిల్లీ ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన జితేందర్‌రెడ్డిని తన నివాసంలో హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విజితారెడ్డి, గిరిధర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పాండు, శ్రీనివాస్‌శర్మ తదితరులు మార్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – అంబర్‌పేట, మార్చి 18

అంబేద్కర్‌కు నివాళి

బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు వెళ్లే ముందు సోమవారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. – కవాడిగూడ, మార్చి 18

ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ డైరెక్టర్‌గా నియమితులైన డాక్టర్ శ్రీనివాసులును సోమవారం టీఎన్జీవో ఎంఎన్‌జే యూనిట్ సభ్యులు బి. శివకుమార్, కె. చంద్రశేఖర్, రాజేశ్, శివ, అమీదుల్లా, జగన్, ఆర్. విజయ్ కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. – సుల్తాన్‌బజార్,మార్చి 18

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ వాణి
- దవాఖాన ఆకస్మిక తనిఖీ

డీఎంఈ డాక్టర్ వాణిని సన్మానిస్తున్న దవాఖాన సూపరింటెండెంట్ టి.శంకర్, ఆర్ఎంవో జయమనోహరి, రవిశంకర్ ప్రజాపతి తదితరులు

సుల్తాన్‌బజార్, మార్చి 18. ప్రభుత్వ దవాఖానలకు వైద్య చికిత్సల నిమిత్తం వచ్చే పేద రోగులకు మెరు గైన వైద్యం అందించాలని రాష్ట్ర వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ వాణి అన్నారు. సోమవారం కోఠిలోని ప్రభుత్వ చెవి, ముక్కు,గొంతు(ఈఎన్‌టీ) దవాఖానను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ టి. శంకర్‌తో కలిసి దవాఖానలోని అన్ని వార్డులను సందర్శించారు. రోగులకు అందుతున్న సేవల విషయమై ఆమె సూప రింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఓపీకి అధికంగా రోగులు వస్తున్న సందర్భంగా మరిన్ని రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని అన్నారు. పరీక్షల కోసం రోగులు వేచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దవాఖానలో మరిన్ని పడకలను పెంచాలని గతంలో ఉన్న తాధికారులకు ప్రతిపాదనలు ఇచ్చామని తెలపగా వాటి కాపీలను తనకు ఇవ్వాలని ఆమె అన్నారు. డీఎంఈగా నియమితులైన అనంతరం మొదటి సారి దవాఖానకు విచ్చేసిన డీఎంఈ డాక్టర్ వాణిని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్,ఆర్ఎంవో డాక్టర్ జయ మనోహరి, డాక్టర్ రవిశంకర్ ప్రజాపతి తదితరులు శాలువాతో సన్మానించారు.

సజావుగా పది పరీక్షలు ప్రారంభం

హాల్‌టికెట్లను తనిఖీ చేస్తున్న సిబ్బంది

కవాడిగూడ, మార్చి 18: ముషీరాబాద్ విద్యామండలి పరిధిలో సోమవారం ఉదయం 9-30 గంటలకు 10వ తరగతి పరీక్షలు సజావుగా ప్రాంభమయ్యాయి. గంట ముందు నుంచే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చారు. మండల పరిధిలోని 23 పరీక్షా కేంద్రాలలో 4,878 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సిఉండగా 12 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

అట్టడుగు వర్గాల సమస్యలే కథావస్తువులు : సుభద్ర

రచయిత్రి జూపాక సుభద్రను సత్కరిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య తదితరులు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 18 : సామాజిక నేపథ్యంలోని అనేక అంశాలే తనను సాహిత్య రచన వైపు నడిపించాయని రచయిత్రి జూపాక సుభద్ర అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాహితీవేత్తల అనుభవాల సారంలో భాగంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నేను నా రచనలు అనే అంశంపై సుభద్ర ప్రసంగించారు. ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగు వర్గాల జీవితాలతో పాటు స్త్రీల జీవితాలపై పుస్తకాలలో లేకపోవడంతోనే కవయిత్రిగా మారడానికి కారణాలుగా ఆమె విశ్లేషించారు. తన కథలు, కవిత్వంలో మాదిగ, డక్కలి స్త్రీల జీవన స్థితిగతులు వారి భాష, సామాజిక పరిస్థితులు, సాంస్కృతిక అస్తిత్వం కనిపిస్తుందన్నారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, ప్రాచ్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సిల్మానాయక్ పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ విద్యార్థులకు అవగాహన

సదస్సులో మాట్లాడుతున్న కృష్ణప్రదీప్

ముషీరాబాద్, మార్చి 18: విద్యానగర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సివిల్ సర్వీసెస్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21 సెంచరీ ఐఎఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణప్రదీప్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే అత్యున్నత ఉద్యోగాలైన సివిల్ సర్వీసెస్ సాధించవచ్చునని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుకన్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.తిరుపతి, పి.వెంకట ఈశ్వర్, కవిత, బంగ్లా భారతి, అవినాశ్, శ్రీదేవి, నర్సింగరావు, రవిప్రసాద్, అనిల్, విజయ నిర్మల, మల్లీశ్వరి, విష్ణుప్రియ, బి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహా అన్నదానం

భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

అబిడ్స్, మార్చి 18 : కోఠిలోని ప్రాచీన శివాలయంలో నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్, చార్మినార్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కె. వెంకటేశ్ పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి అనంతరం వచ్చే సోమవారం రోజు కోఠి ఈఎన్‌టీ దవాఖానలోని శివాలయంలో పూజలు నిర్వహించి మహా అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సోమవారం ఆలయంలో పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నిర్వాహకులు బొట్టె ఇషాక్, శ్రీరంగం, హరిబాబు, నిఖిలేశ్వర్, ప్రతాప్, శరత్, రమేశ్ పాల్గొన్నారు.

మాదిగ ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక ప్రతినిధులు

కవాడిగూడ, మార్చి 18 : మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, డక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగేశ్, బైండ్ల సంఘం అధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ కోరారు. జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఏ విధమైన సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ శేఖర్, ముష్టాక్, నాయకులు నరేశ్‌గౌడ్, భాస్కర్, నర్సింగ్, సతీశ్, నరేశ్, గణేశ్ పాల్గొన్నారు. – అబిడ్స్, మార్చి 18

చిన్నారి కాలేయ మార్పిడికి లక్ష సాయం

చిన్నారి తండ్రికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న సంఘసేవకులు బి. పవన్‌రెడ్డి, హరణి

కాచిగూడ, మార్చి 18: చిన్నారి కాలేయ మార్పిడికి ప్రముఖ సంఘసేవకులు బి.పవన్‌రెడ్డి, హరణి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మిర్యాలగూడకు చెందిన భరత్‌కుమార్ పద్మారావునగర్ ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఆతని మూడున్నరేళ్ల కూమార్తె సీతాన్వితకు కాలేయ మార్పిడి రెయిన్‌బో చిల్డ్రన్స్ దవాఖానలో నిర్వహించారు. అందుకు రూ.22 లక్షలు ఖర్చు కావడంతో సమాచారం అందుకున్న పవన్‌రెడ్డి, హరణి సోమవారం బర్కత్‌పురలోని కార్యాలయానికి చిన్నారి తండ్రిని పిలిపించుకుని లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అంతే కాకుండా ఆ చిన్నారి కోలుకున్న అనంతరం 10వ తరగతి వరకు ఉచితంగా చదివిస్తానని పవన్‌రెడ్డి, హరణి హామీ ఇచ్చారు. జీవితాంతం రుణపడి ఉంటామని చిన్నారి తండ్రి కృతజ్ఞతలు తెలిపారు.

అలరించిన మధురగీతాల విభావరి

విజయ క్రియేషన్స్ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి విశేషంగా అలరించింది. గాయకులు పేరి నాగేశ్వరరావు, విజయలక్ష్మి, టీఎస్ రావు, లలిత సినీ నటులు కృష్ణ, శోభన్‌బాబు నటించిన మధుర గీతాలను ఆలపించి రంజింప చేశారు. ప్రముఖ గాయకుడు సీహెచ్ త్రినాథరావు, పేరి కామేశ్వరరావు పాల్గొని గాయకులను సత్కరించారు. వై.మణిదీప్, కందల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, మార్చి 18

శారీరక ఎదుగుదలకు నృత్య కళలు దోహదం

యువత శారీరకంగా ఎదిగేందుకు నృత్యకళ దోహదపడుతుందని పూర్వ కేంద్రమంత్రి డాక్టర్ వేణుగోపాలాచారి అన్నారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం రాత్రి సంగీత, నాట్య ప్రదర్శనలతో ఆ మహాశివుడినికి కళాకారులు నృత్య నీరాజనం పలికారు. ముఖ్య అతిథిగా హాజరై వారిని సత్కరించారు. నాట్యాచార్యులు పండిట్ అంజుబాబు, సాహితీవేత్తలు లంక లక్ష్మీనారాయణ నృత్య గురువులు కనకదుర్గ, విశిష్టలను సత్కరించారు. – తెలుగు యూనివర్సిటీ, మార్చి 18

బజరంగ్ సేన గ్రేటర్ సభ్యుల నియామకం

బజరంగ్ సేన గ్రేటర్ నూతన సభ్యులను ఎన్నుకున్నారు. బజరంగ్ సేన తెలంగాణ టీమ్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ కార్యాలయంలో నగర అధ్యక్షుడిగా ఎం. మనోజ్, యువజన అధ్యక్షుడిగా రాజశేఖర్, కార్యనిర్వాక సభ్యులుగా అమిత్ జైస్వాల్, వి. చైతన్యకుమార్, సోమేశ్ సోము, ఎం. శ్రీధర్, అజయ్, వివేకిందోచా, ప్రధాన కార్యదర్శిగా సూర్యశుక్లా, సలహాదారునిగా వినయ్‌తివారి, ఉపాధ్యక్షుడుగా నందకిశోర్ అగర్వాల్, యర్రం శ్రీనివాస్, శ్రీనివాస్ గుప్త లకు నియామక పత్రాలను అందజేశారు. – కాచిగూడ, మార్చి 18

విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం

దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. హర్రస్‌పెంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎస్. గోపాల్ రావు ఆధర్వంలో సోమవారం వినాయకుడు, శివలింగం, పార్వతి, కార్తికేయ విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచి గణపతి పూజ, హోమం, నవగ్రహ పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు రాజ్ కుమార్‌విగ్, వీరస్వామి, సాయిగిరిధర్, రతన్ విద్యాసాగర్, బి. కృష్ణాగౌడ్, విజయ్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, మార్చి 18

కళలు మన జాతి సంపద: వేణుగోపాలాచారి

శాస్త్రీయ, జానపద కళలు మన దేశ వారసత్వ సంపదలని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. సృజన ఆర్ట్స్ థియేటర్స్ 34వ వార్షికోత్సవం సందర్భంగా సీల్‌వెల్ సౌజన్యంతో రవీంద్ర భారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. కళాసౌరభం 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుగోపాలాచారి విచ్చేసి మాట్లాడారు. నృత్య గురువులు ఝాన్సీరాం, హరిణి కందాళ, స్వరాజ్యలక్ష్మి, రాధికాశ్రీనివాస్, సంస్థ అధ్యక్షుడు పురుశోత్తం నారగోని, బ్రహ్మ గాంధీ, సీనియర్ జర్నలిస్టు రత్నాకర్ శర్మ అతిథులుగా పాల్గొన్న ఈ వేడుకల్లో గురువులకు నాట్యమయూరి, నర్తనబాలలకు నాట్య దీప్తి పురస్కారాలు ప్రదానం చేశారు. – రవీంద్రభారతి, మార్చి18

రేపు రవీంద్రభారతిలో శోభన్‌బాబు చిత్రగీతాలు

రవీంద్రభారతి,మార్చి18: సీల్‌వెల్ కార్పొరేషన్-ఆర్.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ 2.30 నుంచి రాత్రి 10గంటల వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నటుడు శోభన్‌బాబు దివ్య స్మృతిలో చిత్రగీతాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు సీల్‌వెల్ సీఎండీ బండారు సుబ్బారావు, శృతిలయ చైర్మన్ బొక్క భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త విచ్చేస్తా రని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించనున్నట్లు తెలిపారు.

రేపటి వరకు ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తాం

- ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ కర్ణణ్

కోఠి నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీ నాయకులతో చర్చిస్తున్న డైరెక్టర్ కర్ణణ్

సుల్తాన్‌బజార్,మార్చి 18. నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని ఏఐటీ యూసీ ఇచ్చిన సమ్మె నోటీస్‌పై ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ కర్ణణ్ స్పందించారు. సోమవారం ఏఐటీయూసీ నాయకులతో ఆయన చర్చించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20వ తేది వరకు ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తామని హామీనిచ్చారు. ఏఐ టీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ.. ఈ నెల 20వ తేది వరకు వేతనాలు చెల్లిస్తే సంతోషమని అన్నారు. లేని పక్షంలో ఈ నెల 22వ తేది నుంచి సమ్మె యథావిధిగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్‌ఖన్నా, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రెండవ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తోట రామాంజనేయులు, సభ్యులు బడేటి వనజ, ప్రధాన కార్యదర్శి బి. శ్యామల, పద్మ, జ్యోతి, పి పద్మ, రాజేశ్వరీ, బాపూయాదవ్, బాలసుబ్రమణ్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి..వ్యక్తిపై కేసు నమోదు

కాచిగూడ,మార్చి 18: ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. గౌలిగూడకు చెందిన ఇంద్రశేఖర్ అనే వ్యక్తి కాచిగూడ సీసీ షారాఫ్ దవాఖాన సమీపంలో రోడ్డు దాటుతుండగా అదే సమయంలో ముషీరాబాద్ డిపోకు చెందిన అఫ్జల్‌గంజ్ నుంచి కుషాయిగూడకు వెళ్తుంది. రోడ్డు దాటుతున్నా బస్సు ఆపడంలేదని డ్రైవర్ సురేశ్‌పై దాడి చేశారు. దీంతో ఆతనికి గాయాలయ్యాయి. డ్రైవర్ ఫిర్యాదు మేరకు ఇంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెంగల్‌పట్టు రైల్లో మహిళల పుస్తెల తాళ్లు దొంగతనం

కాచిగూడ, మార్చి 18: చెంగల్‌పట్టు రైల్లో ప్రయాణిరాలి పుస్తెలతాడు, చైన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. మూసాపేటకు చెందిన ఉజ్వల(47)చెంగల్‌పట్టు రైల్లో కాచిగూడకు వస్తుండగా డోన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం రాత్రి 2 గంటలకు ఎస్-9 బోగిలోకి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి మెడలో ఉన్న 27.5 గ్రాముల పుస్తెలతాడుతో పాటు చైన్‌ను లాక్కొని పారిపోయారు. సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని కర్నూల్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

మరో సంఘటనలో..

అమీర్‌పేటలోని డీకే రోడ్డు ప్రాంతానికి చెందిన ఆర్.నళిని(65) అదే రైల్లో కాచిగూడకు వస్తుండగా డోన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఎస్-10 బోగిలోకి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి 25 గ్రాముల పుస్తెలతాడును లాక్కొని పారిపోయారు. సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసును కర్నూల్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

ప్లాట్‌ఫారంపై వ్యక్తి మృతి

కాచిగూడ,మార్చి 18: అనారోగ్యంతో రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-2 చివర్లో అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర నాటక.. సమాఖ్య సర్వసభ్య సమావేశం

సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న వక్తలు

రవీంద్రభారతి, మార్చి18 : తెలంగాణ రాష్ట్ర నాటక సముదాయాల సమాఖ్య సర్వసభ్య సమావేశం సోమవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. తడికమల్ల రాంచంద్రరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. తాత్కాలిక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా పూర్వ సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాద్మి శివకుమార్, గుమ్మడి గోపాలకృష్ణ, బి. ఎం రెడ్డి, అధ్యక్షుడు ఆకుల సదానందం, కార్యదర్శి సాదుశ్యామ్ ప్రసాద్, సెక్రటరిగా మారం రాజు పాల్గొని ప్రసంగించారు.

గోషామహల్‌లో బీఆర్ఎస్‌ను మరింత పటిష్ట పరుస్తాం

అబిడ్స్, మార్చి 18 : గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత పటిష్ట పర్చి ప్రజల సమస్యల పరిష్కారానికి పాటు పడ్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంతోష్‌గుప్తా అన్నారు. గోషామహల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నందకిషోర్ వ్యాస్ బిలాల్‌ను పోటీకి దింపి పార్టీ అవకాశాన్ని కల్పించిందని అన్నారు. పార్టీ అధికారం కోల్పోగానే అధికార పార్టీలో చేరడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచే వారే నిజమైన నాయకులన్నారు.

ముజీబ్‌హుస్సేనికి సన్మానం

ముజీబ్‌హుస్సేనీని సన్మానిస్తున్న టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్

సుల్తాన్‌బజార్, మార్చి 18 : విధి నిర్వాహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలలో భాగంగా ఉద్యోగాలను కల్పించేందుకు కృషి చేసిన హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీని టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వారు స్కూల్ ఎడ్యుకేష న్ ఆధ్వర్యం లో ప్రతిపాదించిన కారుణ్య నియామకాలలో ఒకరికీ ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాన్ని కల్పించేందుకు కృషి చేసినందుకు గాను వారు ముజీబ్‌హుస్సేనీని సన్మానించారు. జిల్లా శాఖ పీఆర్‌వో జహంగీర్,స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అసోసియేట్ అధ్యక్షుడు డేవిడ్, కోశాధికారి ప్రేమ్, సుదర్శన్, పరమేశ్వర్, లక్ష్మీపతి, అజీజ్, సాదత్, సంతోష్, ఉస్మాన్ అలీ ఉస్మానీ, రామక్రిష్ణారెడ్డి, ఏపీఆర్‌వో పహీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజలకు పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. సోమవారం కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహగౌడ్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ప్రజల సంక్షేమం కోసం నాయకులు నిరంతరం శ్రమించాలని ఆయన సూచించారు. – మెహిదీపట్నం, మార్చి 18

రెడ్‌హిల్స్‌లో ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్

మెహిదీపట్నం, మార్చి 18 : నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ డివిజన్ సీఐబీ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉపవాస దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఆరిఫ్ రిజ్వాన్, జాఫర్‌ఖాన్, ఎండీ, మూసా తదితరులు పాల్గొన్నారు.

భారతీయ ప్రతిభారత్న పురస్కారాల ప్రదానం

గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండేషన్, వంశీ ప్రివెంట్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజ సేవకులకు భారతీయ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి విచ్చేసి భారతీయ ప్రతిభారత్న పురస్కారాలను బహూకరించారు. నిర్వాహకుడు డా.వంశీకృష్ణ, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. – రవీంద్రభారతి, మార్చి18

తాగునీటి కొరతను తీర్చండి

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో తాగునీటి కొరతను తీర్చాలని ఆర్ఎంఓ డాక్టర్ వినాయకరావు, ఏఓ డాక్టర్ శ్రీనివాస్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం కలిశారు. ఆస్పత్రిలో నీటి కొరత తీర్చాలని వినతిపత్రం అందించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జలమండలి అధికారులతో మాట్లాడి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. – మెహిదీపట్నం, మార్చి 18

పూడికతీత పనుల పరిశీలన

గోల్నాక డివిజన్‌లోని పలు నాలాల్లో జరుగుతున్న పూడికతీత పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్, బీఆర్